# తిరుచ్చిలో సెవెన్‌అప్ లెమన్ పట్టాళం!

చెన్నై, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సెవెన్ అప్ లెమన్ పట్టాళం జట్టు చెన్నై సూపర్‌కింగ్స్ జట్టుతో ఆడేందుకు తిరుచ్చి నగరానికి విచ్చేయనుంది. తీవ్రమైన పోటీల నడుమ ఎంపిక చేయనున్న ఏడుగురు సభ్యులు కలిగిన 7-అప్ లెమన్ పట్టాళం జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌లోని మోడల్ వీరులతో పోటిపడనుంది. గత యేడాది మునుపెన్నడూలేని విధంగా తమిళనాట క్రికెట్ ఉత్సాహాన్ని తారస్థాయికి తీసుకెళ్లిన పెప్సికో ఇండియా 7-అప్ లెమన్ శీతలపానీయం, 7-అప్ లెమన్ పట్టాలం పోటీలను బ్రహ్మాండమైన రీతిలో ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.

రాష్ట్రంలోని క్రికెట్ అభిమానులు తమ ప్రతిభను చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో పోల్చి చూడటానికి ఓ సదవకాశం మిదేనని నిర్వాహకులు పేర్కొన్నారు. భారతక్రికెట్ జట్టు కేప్టెన్ దోనీ, మేథ్యూహెడన్, ముత్తయ్య మురళీధరన్ వంటి ప్రముఖ క్రికెట్ ఆటగాళ్ల తో అభిమానులు తమను పోల్చి చూసుకొని ఆనందించవచ్చునని చెప్పారు. ఈ పోటీలు ఏడు ఓవర్లు, ఓవర్‌కు ఏడు బంతులు చొప్పున జరుగుతాయి.